# విధ్వంసం నుంచి వికాసం దిశగా...

- ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం
- మైలవరం ఎమ్మెల్యే వసంత
- గుంటుపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు

ఇబ్రహీంపట్నం, జూలై 18 (ఆంధ్రప్రభ): ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో విధ్వంసం నుంచి వికాసం దిశగా అడుగులు వేస్తున్నామని మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. గుంటుపల్లి ఖాజీపేటలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ



గుంటుపల్లిలో తొలి అడుగు కార్యక్రమంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందని తెలిపారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి ప్రతి నెలా అందిస్తున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దీపం 2.0 కింద యేటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ, పోలీస్ శాఖలో నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. పారిశ్రామిక రంగంలో రూ.8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నట్లు వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం కేంద్రంతో పాటే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సాయం అమ్మ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ నేతలు చెరుకూరి వెంకట తిరుమలరావు, పెద్దల రవి, నల్లూరు సూర్యనారాయణ, చెరుకూరి రామకృష్ణ చౌదరి, చెరుకూరి అప్పారావు, గొట్టుముక్కల సుమంత్, నర్రా సుబ్బారావు, గోగినేని అనిల్, గోగినేని కోమల కృష్ణ, షేక్ జిలాని బాషా, సయ్యద్ బాబు, భూక్యా రవి దుర్గ, దొప్పల తంబి, అమృతలూరు ఆనంద్, డొక్కా వెంకటేశ్వర రావు, మహేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.


**WANTED**

Government సంస్థలలో పనిచేయుటకు రిటైర్డ్, VRS, టీచర్స్ , Housewives కావలెను. అర్హత: : SSC to PG, Age: above 35yrs, Fixed Salary: 30K+PF+ESI+MB. Cont: 9493575370



**CHANGE OF NAME**

I, SHAIK SUBHANBI (Old Name). W/o Nellamalli Ashok Kumar, D.No. 7-38, Saibaba katta, Near Maszid, Vanukuru, Gosala, Penamaluru Mandal, Krishna district, 521151. Andhra Pradesh.
I have changed my name as SHAIK SUBHAN BHI (New Name) Hereafter my name is known as SHAIK SUBHAN BHI (New Name)



**CHANGE OF SURNAME**

I, Chinthagunta Aruna Kumari (Old name). W/o Chintagunta vijay Anand Kumar, resident of D.No. 40-19-1, Pakeergudem, Labbipeta, Vijayawa-da, NTR District-520010, A.P. I have changed my name as CHINTAGUNTA ARUNA KUMARI (New Name) W/o CHINTAGUNTA VIJAY ANAND KUMAR. Here after my name is CHINTAGUNTA ARUNA KUMARI (New Name)



**దస్తావేజు పోయినది**

నా తాలూకు స్థిరాస్తికి సంబంధించిన నెం.1291/2014రుగా మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాయలములో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు గవర్నరుపేట ఏరియాలో జిరాక్సు నిమిత్తం బండిమీద వెళ్ళుచున్న సమయములో జారిపడి పోయినది. ఎవరికైనా దొరికినయెడల తెలియజేయవలసినదిగా ప్రార్థించుచున్నాను. -- అల్లంపూడి శ్యామ్‌సురేష్, మొబైల్ నెం.7809923456, 9962856007.



**శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం**
ముక్త్యాల గ్రామము, జగ్గయ్యపేట మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా.

**భూముల కౌలు బహిరంగ వేలం-కం-సీల్డు టెండరు ప్రకటన**

ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలము, ముక్త్యాల గ్రామములో వేంచేసియున్న శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన సర్వసంపూర్ణ హక్కు భుక్తములు కలిగియున్నటువంటి ఈ దిగువ తెలుపబడిన మెరక భూములను ది. 21- 07-2025 సోమవారం ఉదయం గం. 10.00 ల నుండి కంచల గ్రామములో శ్రీ కదళికేశ్వర స్వామి వారి దేవస్థాన ఆవరణలో డిపార్ట్మెంట అధికారుల సమక్షములో బహిరంగ కౌలు హక్కునకు ఈ క్రింది తెలియపరిచిన భూములను పాట నిర్వహించబడును. పాటలో పాల్గొనదలచినవారు ముందుగా సదరు భూములను చూచుకొని ఆయా భూముల ఎదుట తెలుపబడిన డిపాజిట్లు చెల్లించి పాటలో పాల్గొనవలయును.

| వ.సం. | భూములు ఉన్న గ్రామము | విస్తీర్ణము య॥ సెం॥ | భూమి స్వభావము | ధరావత్తు రు.లలో | కౌలు కాల పరిమితి |
|---|---|---|---|---|---|
| 1 | కంచల | 40.07 (15 బిట్లుకు) | మెరక | రు. 5,000/- ఒక్కొక్క బిట్టుకు | సం. 2025-26 నకు (అనగా 1 సం.ము) |

**భూముల కౌలు బహిరంగ వేలం-కం-సీల్డు టెండరు షరతులు**

(1) ఈ బహిరంగ వేలము పాటలు దేవదాయ ధర్మదాయ చట్టము 30/87 సెక్షన్ 82 నందు నిర్దేశించబడిన నిబంధనల ప్రకారము అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి దేవాలయ కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడును. (2) పాటముగిసిన వెంటనే హెచ్చు పాటదారు పాటసొమ్ము మొత్తం చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల సదరు బిట్టుకు మరలా బహిరంగ వేలము పాట నిర్వహించబడును.

తేది.16/07/2025. కంచల — సదా శ్రీ స్వామి వారి సేవలో

డాక్టర్ శ్రీమతి వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు గారు, వంశపారంపర్య ధర్మకర్త

కానూరి సురేష్ బాబు, కార్యనిర్వహణాధికారి


## నటనా విశ్వ రూపం ఎస్వీఆర్



కేదారేశ్వరపేట జూలై 18 (ఆంధ్రప్రభ) : నటనకు బహు విధ రూప సొగసులద్దిన విశ్వ నట చక్రవర్తి, మోములో వెంట వెంటనే ఎన్నో భావాలు పలికించి ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రచయిత, నటుడు, దర్శకుడు ఎస్ వి రంగా రావు అని, ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా కొనియాడారు. శుక్రవారం ఉదయం తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణం లో ఉన్న ఎస్ వి ఆర్ విగ్రహం వద్ద ఆయన 52 వ వర్ధంతి సందర్భంగా కళామంజరి సాంస్కృతిక సేవా సంస్థ,ఎస్ వి ఆర్ సేవా సంఘం సి. రామమోహన రావు కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ పి బిల్డింగ్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా నియమితులైన గొట్టుముక్కల రఘు రామ రాజు ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళామంజరి నరసింహ రావు,బడే ధర్మారావు, హరగోపాల్, బి జె పి. నాయకులు గణేష్, నవనీతం సాంబశివరావు, మార్కండేయ రాజు, బొగ్గవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మాతను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్

విజయవాడ, జూలై 18 (ఆంధ్రప్రభ): నగరంలోని ఇంద్రకీలాద్రి అన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైన కనకదుర్గమ్మవారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జ్ వి శ్రీనివాస్ దంపతులు గురువారం



దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేయగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రంగారావు ఘన స్వాగతం పలికారు అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అసిస్టెంట్ కమిషనర్ రంగారావు హైకోర్టు జడ్జి శ్రీనివాస్ దంపతులకు దంపతులకు శ్రీ అమ్మవారి చిత్రపటం వేద ఆశీర్వచనం అందించారు.


**దేవాదాయ ధర్మదాయ శాఖ**
శ్రీ పృధ్వీశ్వరస్వామి వారి దేవస్థానము, నడకుదురు గ్రామం, చల్లపల్లి మండలం - కృష్ణా జిల్లా.

**టెండరు కం బహిరంగ వేలంపాట ప్రకటన**

కృష్ణా జిల్లా, చల్లపల్లి మండలం నడకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పృధ్వీశ్వరస్వామి వారి దేవస్థానమునకు సర్వ హక్కు భుక్తములుగా కలిగియున్న పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామ రెవెన్యూ పరిధిలో వున్న RS No: 3/2 లో య 11.42 సెంట్లు భూమి (అర్చక సర్వీస్ యినాం భూమిని) వున్నది ఉన్నట్లుగా 3 సం॥రాలకు వరి సాగు కౌలు చేసుకొనుటకు అనగా 2025-26 నండి 2027-28 వరకు అడ్వాన్స్ క్యాష్ కౌలు చెల్లించు పద్ధతి పై టెండర్ కం బహిరంగ వేలం పాట ది.25-07-2025 అనగా శుక్రవారం మధ్యాహ్నం3.00 గం॥లకు యలమర్రు గ్రామంలో వున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ గుడివాడ డివిజన్ శ్రీ ఇన్‌స్పెక్టర్ గారి సమక్షంలో ఈ బహిరంగ వేలం పాట జరుగును.

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1) ఈ బహిరంగ వేలం పాట హిందు మత దేవదాయ శాఖ చట్టం 30/87 సెక్షన్ 82 మరియు సెక్షన్ 153 ప్రకారం G.O. Ms.NO 866/2003 ప్రకారం అధికారులు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడును. 2) పాటలో పాల్గొనే వారు ప్రధమ ధరావత్తు రూ. 30,000/- కట్టి బహిరంగ వేలం పాటలో పాల్గొనవలెను. ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వవలెను. 3) దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొన రాదు. 4) ఈ వేలం పాట బస్తాల రూపేణా కాకుండా నగదు రూపంలో నిర్వహించబడును. హెచ్చుపాట దారుడు ప్రధమ ధరావత్తు కాకుండా ఒక సంవత్సరం కౌలును వేంటనే ముందుగా చెల్లించి దేవాలయ రశీదు పొందవలెను. 5) మిగిలిన పాట షరతులు పాటకాలమందు చదివి వినిపించబడును. 6) ఇతర వివరములకు సెల్ నెం: 6302356187 ద్వారా అడిగి తెలుసుకొనవలెను.

13-07-2025 — ఇట్లు, కార్యనిర్వహణాధికారి.




## శాకాంబరీ అలంకరణలో పేరంటాళ్లు అమ్మవారు

విజయవాడ రూరల్, జూలై 18 (ఆంధ్రప్రభ): మండల పరిధిలోని రామవరప్పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారు శాఖాంబరి అలంకరణలు శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు సహకారంతో అమ్మవార్లను కూరగాయలతో అలంకరించారు. భక్తుల సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రియాంక పర్యవేక్షించారు.

## చంద్రబాబు ఇమేజ్ వల్లే పెట్టుబడుల వరద : మంత్రి కొలుసు

నూజివీడు, జూలై 18 (ఆంధ్రప్రభ) : ఢిల్లీలో జరిగిన సిఐఐ సదస్సులో జరిగిన వివిధ పారిశ్రామిక విధానాలు, వాటి అమలుకు కావలసిన నిర్దేశాలు, ఆంధ్ర రాష్ట్రం కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలు, ప్రోత్సాహం, ఎస్కార్ట్, విధానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఉన్న పలుకుబడి పారిశ్రామికవేత్తలను, ఆకరిస్తుందని సాక్షాత్తు దేశ దిగ్గజ సంస్థ టాటా సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ అనడం ఎంతో సంతోషదాయకం, కూటమి ప్రభుత్వ విజయం అని మంత్రి పార్థసారథి అన్నారు. త్వరలో సిలికాన్ వ్యాలీలాగే అమరావతి దేశానికి క్వాంటం వ్యాలీ అవుతుందని,అది కేవలం చంద్రబాబు కు ఉన్న క్రెడిట్ అని మంత్రి అభివర్ణించారు. స్వర్ణాంధ్ర 2047 సాకారం అయ్యేందుకు భవిష్యత్ ప్రణాళికగా ఏపీ ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి,ప్రపంచ దిగ్గజసంస్థలు అమరావతికి పరుగులు తీస్తున్నాయని దానికి కారణం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. ఢిల్లీ సిఐఐ సదస్సులో మొత్తం 120 సిఫార్సులను పొందుపరచిన ఈ నివేదికను టాస్క్‌ఫోర్సు బృందం రూపొందించింది.


**దస్తావేజులు పోయినవి**

ప్రస్తుతం కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కోడూరుపాడు గ్రామ శివారు ఉమామహేశ్వరపురం గ్రామ డోరునెం. 4-72 కాపురస్తురాలను బోరాడ పెద్ద బాబు గారి భార్య బోరాడ సరస్వతి అనే నేను గేదెల సత్యనారాయణ గారి వద్దనుండి, కోడూరుపాడు గ్రామం తాలూకు రీ.స.నెం.161/10 దాఖలా చగ. 121ల నివేశనస్థలమును దఖలు పొంది, సదరు దఖలు దస్తావేజు రి.డానెం. 3554/010గా ది.24-11-2010 తేదీన రిజిస్ట్రేషన్ పొంది 5(ఐదు) పేజీలుగల ఒరిజినల్ డాక్యుమెంటు పొందినాను. అట్టి ఒరిజినల్ డాక్యుమెంటును నేను ఒక కవరులో పెట్టుకొని, స్కూటీకి తగిలించుకొని, జిరాక్సు కాపీలు తీయించు కొనుటకు వీరవల్లి లోని జిరాక్సు స్కూటరుపై వెళ్ళు చుండగా, మార్గమధ్యలో సదరు కవరు, అందులో ఉన్న పై రిజిష్టర్డు డాక్యుమెంటు కాపీ జారీపోయినది. తదుపరి ఎంత వెతికిననూ దొరకలేదు. దొరికిన వారు పై అడ్రస్‌నకు పంపగలరని మనవి.



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-జులై-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942511899 | వేమూరి జుహిత |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**ప్రకటన**

కేన్ ఫిన్ మొగల్రాజపురం విజయవాడ వారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం, కానూరు గ్రామ కాపురస్తులు బండి పూర్ణచంద్రరావు గారి కుమారుడు గోపి కి చెందిన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని హామీగా ఉంచుకొని రుణమును మంజూరు చేయుటకు సంసిద్ధులలై ఉన్నారు. ఈ దిగువ షెడ్యూల్ ఆస్తి బండి పూర్ణచంద్రరావు గారికి క్రయధాస్తావేజు 1796/2014 రుగా సంక్రమించగా, తదుపరి వారి మరణానంతరం వారి ముఖ్య సన్నిహిత వారసులు మేమే అని వేరెవ్వరూ లేరని తెలుపుతూ వారి భార్య కృష్ణ, కుమారుడు గోపి, కుమార్తె అపర్ణ గార్లు జాయింట్‌గా స్వాధీన పరుచుకుని, తదుపరి కృష్ణ గారు, అపర్ణ గార్లు కలిసి వారికి గల 2/3 వంతు జాయింట్ హక్కును బండి గోపి గారికి వదులుకొనెందుకు గాను హక్కు విడుదల దస్తావేజు నెంబర్ 349/2025 గా రిజిస్టర్ చేయించుకున్నాము. కనుక ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని బండి గోపి గారు ఏకైక హక్కుదారుడని తెలియజేయుచున్నాము. అయితే ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి చెందిన ఒరిజినల్, లింక్, GPA డాక్యుమెంటు 781/2014 గైరహాజరు (పోయినవి) అని తెలియజేయుచున్నాము. ఎవరికైననూ ఈ లింకు GPA డాక్యుమెంట్ దొరికిన యెడల ఈ దిగువ అడ్రస్ కు అందజేయగలరు.

అడ్రస్:20-65, జై జవాన్ స్ట్రీట్, గోలీ కంపెనీ, మురళీ నగర్, కానూరు, విజయవాడ. సెల్: 91107 09666 (గోపి).



**విలేకరులు కావలెను.**

యువత నా వెంట నిలిస్తే దేశ రూపురేఖల్నే మార్చేస్తా - స్వామి వివేకానంద

ఉత్సాహవంతులైన యువతకు 'ఆంధ్రప్రభ' ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. 'ఆంధ్రప్రభ' కంట్రిబ్యూటర్లుగా చేరాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

**కంట్రిబ్యూటర్లు కావాల్సిన సెంటర్లు**

వత్సవాయి, జి.కొండూరు, నందిగామ రూరల్, మైలవరం రూరల్, తిరువూరు రూరల్.

----------------( సంప్రదించవలసిన చిరునామా )----------------

ఆంధ్రప్రభ ఎడిషన్ కార్యాలయం — డోర్ నెం. 56-5-1/2, హైస్కూల్ రోడ్, రైతుబజార్ వద్ద, పటమట, విజయవాడ -10

సెల్ : 9553648999, 9440001889